

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

ఆదివారం 22- 06 - 2025

4 పేజీలు




# వాడపల్లిలో గోవింద నామస్మరణల సేవా స్వరం ఈయనదే...

- ఎనిమిది ఏళ్లుగా ఉచిత సేవ
- ఆపద్బాంధవా అనాధ రక్షకా గోవిందా...
- ఏడువారాల వెంకన్న ఎర్రచందన స్వరూప గోవిందా...
- వైకుంఠనాథుడా వాడపల్లి వెంకటేశ్వరుడా గోవిందా...
- వాడపల్లి వెంకటేశ్వరునికి వినపడేలా... మరొక్కసారి.. ఇంకోసారి.. ఏకకంఠంతో... ఒకే స్వరంతో... ఆనందంగా.. ఆప్యాయతగా... ఆత్రంగా...గోవిందా...



ఆత్రేయపురం ( వాడపల్లి) జూన్ 21 మనం న్యూస్ : కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధికెక్కిన ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లిన వారికి ప్రతి శనివారం పై స్వరం మైకుల ద్వారా వినపడుతూనే ఉంటుంది.ఈ స్వరం ఈనాటిది కాదు.. ఏనాటిదో.సుమారు ఎనిమిదేళ్లుగా ప్రతి శనివారం దేశ నలుమూల నుంచి వచ్చే వేలాదిమంది భక్తులు ఈ గోవిందా నామస్మరణలు వినకుండా వెళ్లరంటే అతిశయోక్తి కాదు.ఇంతకీ ఆ స్వరం ఎవరిది..? ఆయనకి ఈ ఆలయానికి సంబంధం ఏమిటి..? అనే ఆసక్తికర విషయాలు తెలుసుకుందాం... రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామానికి చెందిన రావుల వెంకట్ ఈయన పేరు. ఈయన ఓ చిన్న ఫైనాన్స్ వ్యాపారి. ఎంత బిజీగా ఉన్నా ప్రతీ శనివారం స్వామివారి సేవకు అంకితమవుతారు.ఎంతో భక్తి భావంతో వెలుపడే ఈయన గోవింద నామస్మరణ కు ఈ ఆలయంకు వచ్చే భక్తులు దాసోహం అవుతున్నారు. సమాచార కేంద్రం వద్ద ఉంటూ కేవలం గోవింద నామస్మరణలే గాక ఆలయంలో భక్తులు నడవడికలు ఎలా ఉండాలి...ఏడు శనివారాలు ఎలా చేయాలి.. ఈ మొక్క బడి నియమ నిబంధనలు ఏమిటి...? వంటి ఎన్నో విషయాలను ఎంతో అద్భుతంగా భక్తులకు మైక్ ద్వారా వివరిస్తూ ఉంటారు.ఇదంతా ఆలయం నుంచి ఏమి ఆశించకుండానే స్వామి భక్తి చాటుకోవడం కోసం ప్రతి శనివారం ఈ ఆలయానికి వస్తున్నారు. ఈయన భక్తితో చేసే సేవకు ఆలయ అధికారులు కూడా మెచ్చుకొని ఈయన రాగానే మైక్ ను చేతిలో పెడుతున్నారు. ఈ ఆలయంలో ఉచితంగా సేవ చేయడానికి ప్రతి శనివారం వందలాది మంది భక్తులు వస్తుంటారు. వారందరిలో ఈయనది ప్రత్యేక స్థానమని చెప్పాలి. ఇదంతా స్వామి వారి పై ఉన్న భక్తితో చేస్తున్నానని, మిగిలిన రోజులలో వ్యాపారంలో ఉన్నప్పటికీ శనివారం ఒక రోజు స్వామివారి సేవకు అంకితం అవుతున్నానని వెంకట్ తెలుపుతున్నారు.వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునే వారంతా ఈయన స్వరంతో స్వరం కలిపి గోవిందా నామస్మరణలు చేస్తుంటారు. ఎంత అదృష్టం ఉండాలి ఇలాంటి సేవ చేసుకోవడానికి.ఆయన ధన్యుడు.

# శ్రీ మావుళ్ళమ్మ అమ్మ వారి నిత్యాన్నదానం కి రూ.50,116 విరాళం



**భీమవరం, జూన్ 21,మనం బ్యూరో :** శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి శాశ్వత నిత్యాన్నదానం కి హైదరాబాద్ కి చెందిన చెరుకుమిల్లి సత్యవాణి 50,116 ( యాభై వేళ నూటపదహారు) రూపాయలు విరాళంగా అందచేసినారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ పూజలు ఆశీర్వచనం నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ శేషవస్త్రం ప్రసాదాలు అందచేసినారు.

# రెచ్చిపోతున్న సిండికేట్ మద్యం మాఫియా







**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 21(మనం న్యూస్):** జంగారెడ్డిగూడెం లో విచ్చలవిడిగా మద్యం దుకాణాల దగ్గరే సేవిస్తున్న మందుబాబులు పలుమార్లు ప్రజల నుండి కంప్లైంట్ వచ్చిన అటువైపు కన్నెత్తి చూడని అధికారులు మరి రాష్ట్ర ప్రభుత్వం సైతం మద్యం దుకాణాల దగ్గర బెల్టు షాపులు గాని పర్మిట్ రూములు గాని ఉండడానికి వీలు లేదని చెప్పిన ప్రభుత్వ మాటలు తుంగలో తొక్కి మద్యం దుకాణాల దగ్గరే వెనక సైడు పర్మిట్ రూములు తీసుకుని సిట్టింగ్ పర్మిషన్లు ఇస్తున్న యజమానులు జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారిలో ట్రాఫిక్ అంతరాయం జరుగుతున్నది ముఖ్యంగా మహిళలు సైతం బయటకు రావాలంటేనే భయపడే విధంగా మద్యం దుకాణాల దగ్గర మద్యం సేవిస్తున్న మందుబాబులు జేపీ సెంటర్లో ఉన్న మద్యం దుకాణాన్ని వెనకవైపు సిట్టింగ్ పర్మిషన్ ఇవ్వడం వల్ల ఇలా రోడ్లపై బండ్లు పెట్టి మహిళలకు చదువుకునే విద్యార్థులకు అంతరాయం కలగడం జరుగుతుంది మహిళలు ఇలాంటి బ్రాందీ షాపులు ఊరు బయట పెట్టుకోవాలి కానీ ప్రజలు తిరుగుతున్న ఇళ్ల మధ్యలో పెట్టడం ఏమిటి అని అంటున్నారు సంబంధిత అధికారులు బ్రాందీ షాపుల నుండి వచ్చే కమిషనలకు కక్కుర్తి పడి అటువైపు బ్రాందీ షాపు వైపు కన్నెత్తి చూడట్లేదు మద్యం ధరలు అధిక రేట్ల వసూలు చేస్తూ 10 రూపాయలు మరియు 20 రూపాయలు ప్రతి కోటర్ పై వసూలు చేస్తూ మద్యం సేవించే వారిపై భారం పెడుతున్నరూ అని పలువురు విమర్శిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిత్యం రద్దీగా ఉండే ఇళ్ల మధ్యన మద్యం దుకాణాలను తీసేయాలని పలు మహిళా సంఘాలు సైతం కోరుతున్నారు

# బాలుడికి వైద్యం నిమిత్తం ఎమ్మెల్యే ఆదిరెడ్డి ఆర్థిక సహాయం

**రాజమహేంద్రవరం, జూన్ 22, మనం న్యూస్ :** ఒక బాలుడికి వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఆర్థిక సహాయం అందచేశారు. స్థానిక 46వ డివిజన్కు చెందిన కందుకూరు సూర్యవంశ్ అనే బాలుడు కంటి సమస్యతో బాధపడుతున్నాడు. ఆ విషయాన్ని స్థానిక టీడీపీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున రూ. 5000 ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ట్రస్టు తరపున నిత్యం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పేద విద్యార్థులకు ఫీజుల నిమిత్తం ఆర్థిక సహాయాలు, పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికంగా సహకారం అందించడం చేస్తున్నామన్నారు. అలాగే ఎక్కువగా పేద ప్రజలు నివసించే ప్రాంతాల్లో మెగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేయడం జరుగుతోందన్నారు. ఇక తమ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పేదలకు వైద్య భరోసా దక్కిందన్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య చేయించుకుని ఎన్టీఆర్ బీమా వర్తించని వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహకారం అందించడం జరుగుతోందన్నారు.

ఇప్పటి వరకూ రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలో తన చేతుల మీదుగా 128 మందికి రూ. కోటి 74 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించడం జరిగిందన్నారు. త్వరలోనే మరో 18 మంది రూ. 14.58 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తామన్నారు. ఇంకా రూ. కోటి 56 లక్షల విలువైన 42 మందికి సంబంధించిన దరఖాస్తులు పెండిరగ్లో ఉన్నాయని, త్వరలోనే అవి కూడా మంజూరు కానున్నాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొయ్యల రమణ, మొకమాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన

### సంఘీభావం తెలిపిన సిపిఎం నాయకులు




**మైలవరం జూన్ 21 మనం న్యూస్:** మా పిల్లలను మా బడిలోనే కొనసాగించాలని కోరుతూ మండలంలోని కొత్తగూడెం శివారు లక్ష్మీ నరసాపురం మండల పరిషత్ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, సిపిఎం మండల కమిటీ సభ్యులు వజ్రాల వెంకటరెడ్డిలు సంఘీభావం తెలిపారు. లక్ష్మీ నరసాపురం లోని మండల పరిషత్ పాఠశాలలో 19 మంది విద్యార్థులు ఉన్నారు. రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎన్టీఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన మోడల్ పాఠశాలలో4,5, తరగతులు చదువుతున్న 13 మంది విద్యార్థులను తరలించారు. దీంతో లక్ష్మీ నరసాపురం పాఠశాల లో విద్యార్థుల సంఖ్య తగ్గటంతో ఆ పాఠశాల మూతపడే అవకాశం ఉంది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు మా పిల్లలను మా పాఠశాలలో ఉంచండి అని ఆందోళనకు దిగారు. సంఘీభావం తెలిపిన సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ కొన్ని ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేయటంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని ఆ పాఠశాలలు మూతపడే అవకాశం ఉందని దీంతో ప్రైవేట్ పాఠశాలలు బలపడుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో రాజకీయ నాయకుల జోక్యం తగదని , ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా రాణిస్తున్నారని అన్నారు. లక్ష్మీ నరసాపురం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా వారి పిల్లలను తరలించటం ఎంతవరకు సబవని ప్రశ్నించారు. 13 మంది విద్యార్థులను ఆటోలో తీసుకువెళ్తున్నారని ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని, మోడల్ పాఠశాల ఉన్న సమీపంలో ఇటీవల ఎక్కువగా యాక్సిడెంట్లు అవుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎంఈఓ బాలుకు పాఠశాల పరిస్థితిని వివరించి వినత పత్రం అందజేశారు. అనంతరం ఎంఈఓ బాలు ఇచ్చిన హామీ మేరకు సమ్మె విరమించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గర్నెపూడి అశోక్, ఎమ్మెస్ రావు, ఎం వెంకటరామయ్య, ఆర్ రాంబాబు, జి గోపాల్ రావు, సిహెచ్ జమలయ్య, జె వెంకటేశ్వరరావు, ఆర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్రలో భాగస్వాములవ్వడం మనందరి అదృష్టం

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.






**కొత్తపేట జూన్ 21 మనం న్యూస్.** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖ వేదికగా మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర 2025 లో భాగస్వాములవ్వడం మనందరి అదృష్టంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ప్రపంచానికి భారతీయ సంస్కృతి యొక్క గొప్పదనాన్ని ఈ కార్యక్రమం మరో మారు చాటి చెప్పిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రివర్గ సభ్యులతో సహా సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అశేష ప్రజానీకం పాల్గొన్న యోగాంధ్ర కార్యక్రమంలో నర్సీపట్నం నియోజకవర్గ యోగాంధ్ర ఇన్చార్జిగా తాను భాగస్వామి కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. వ్యాధులకు దూరంగా ఆరోగ్యవంతమైన జీవనం గడపడానికి, శరీరాన్ని, మనస్సును అదుపులో ఉంచుకొని భావోద్వేగాలను నియంత్రించడానికి అద్వితీయ సాధనంగా యోగాను భారతీయ ఋషులు ప్రపంచానికి అందించారని ఆయన తెలిపారు. ప్రతిరోజు కొంతసేపు యోగ, ప్రాణాయామం అభ్యాసించడం ద్వారా ఆరోగ్యపరంగా అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చు అన్నారు. యోగాంధ్ర కార్యక్రమం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రివర్గ సభ్యులతో సహా సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అశేష ప్రజానీకం పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన యోగాంధ్ర కార్యక్రమంలో నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జిగా భాగస్వామి కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. వ్యాధులకు దూరంగా ఆరోగ్యవంతమైన జీవనం గడపడానికి, శరీరాన్ని, మనస్సును అదుపులో ఉంచుకొని భావోద్వేగాలను నియంత్రిం చడానికి అద్వితీయ సాధనంగా యోగాను భారతీయ ఋషులు ప్రపంచానికి అందించారని ఆయన తెలిపారు. ప్రతిరోజు కొంతసేపు యోగ, ప్రాణాయామం అభ్యాసించడం ద్వారా ఆరోగ్యపరంగా అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చు అన్నారు. యోగాంధ్ర కార్యక్రమం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల విజన్ కు తార్కాణంగా నిలిచిందని అభివర్ణించారు.

# యోగసాధన ప్రతీ వ్యక్తి కి దినచర్యలో భాగం కావాలి

### మానసిక, శారీరక, దృష్టి సామర్థ్యాన్ని పెంచి గొప్ప వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి యోగా మంచి సాధన.





**రావులపాలెం జూన్ 21 మనం న్యూస్.** శనివారం స్థానిక లిథియా ఫార్మసీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల సందర్భంగా యోగ శాస్త్ర అవగాహన, సాధన నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మనోహర్ బాబు తెలియజేశారు. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి విజయవంతంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాన్ని లిథియా ఫార్మసీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మనోహర్ బాబు మాట్లాడుతూ మానసిక, శారీరక, దృష్టి సామర్థ్యాన్ని పెంచి గొప్ప వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి యోగాను మించిన సాధన మరొకటి లేదని మానసిక ప్రశాంతతకు యోగాభ్యాసనం అవసరమని అన్నారు. అష్టాంగ యోగ మార్గాలను ప్రతి వ్యక్తి సాధన చేయాలని, యోగా దినచర్యలో భాగం కావాలని, యోగ విద్యను ఆచరించడం వల్ల వ్యక్తితో పాటు ఆరోగ్యకరమైన సామాజిక నిర్మాణం జరుగుతుందని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి, యోగా శిక్షకులు డాక్టర్ వి శ్రీనివాసరావు అష్టాంగ యోగ మార్గాలను పాటించే విధానాన్ని, సూర్య నమస్కారాల ఉపయోగాన్ని, క్రియల గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కళాశాల ఎన్.ఎస్.ఎస్ బృందాన్ని కళాశాల సెక్రటరీ గొల్లపల్లి శ్రీధర్, కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ పి రాజేశ్వరరావు అభినందించి అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్రేయపురం మండలములో ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవం

### ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆత్రేయపురం మండలం అన్ని గ్రామాలలో యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహణ.





**ఆత్రేయపురం జూన్ 21 మనం న్యూస్.** మండల కేంద్రం లోని ఆత్రేయపురం మహాత్మాగాంధీ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన ప్రపంచ యోగాంధ్ర కార్యక్రమంలో మహాత్మాగాంధీ కళాశాల కరస్పాడెంట్, పి.ఎస్.రాజు, మండల ప్రత్యేక అధికారి యం.వి.రామారావు, ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్, తహశిల్దార్, టి.ఆర్.రాజేశ్వరరావు, కళాశాల లెక్చరర్లు పాల్గొని, ఉదయం ఆరు గంటల నుండి యోగాసనాలు వేసారు. అలాగే ఈ యోగా విశిష్టతను మండల స్పెషల్ ఆఫీసర్, యం.వి.రామారావు, ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్, తహశిల్దార్, టి.ఆర్.రాజేశ్వరరావు తెలియజేసారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన ఈ యోగా దినోత్సవం ప్రాముఖ్యతను ఎంపీడీవో బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్, మండల ప్రత్యేక అధికారి ఎం.వి.రామారావు వివరించారు. ఈ వేదికపై పలువురు చిన్నారులు ప్రదర్శించిన యోగాసనాలు అందర్నీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం గ్రామ సచివాలయ కార్యదర్శులు, గ్రామ సచివాల సిబ్బంది, అదే విధంగా మండలములో అన్ని గ్రామ సచివాలయములలో యోగాంధ్ర కార్యక్రమములో ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది, యోగాంధ్ర ఔత్సాహికులు పాల్గొని యోగాంధ్ర కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. తదుపరి కట్టుంగ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నీరు మీరు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.

# మానసికంగా శారీరకంగా ప్రశాంతంగా ఉండాలంటే యోగ చేద్దాం

### ఎంపీపీ సూర్య కుమారి.



**ఆచంట జూన్ 21 (మనం న్యూస్).** : దినచర్యలో భాగంగా యోగా చేయడం వల్ల మానసికంగా శారీరకంగా ప్రశాంతంగా ఉండాలంటే యోగ చేయటం తప్పనిసరి అని స్థానిక మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సూర్య కుమారి అన్నారు అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం భీమలాపురం గ్రామంలో ఎంపీపీ ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ దినోత్సవం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనునిత్యం యోగ చేయటం ద్వారా యోగా చేయడం ద్వారా మానసిక ఒత్తిడి తొలగి మెరుగైన జీవనం విధానం అలవాటు ఉందని ఎంపీపీ అన్నారు తొలుత ఆక్సిజన్ మరియు ఆదాయ వనరు అయిన కొబ్బరి మొక్కలను స్థానిక ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాల్లో గ్రామ సర్పంచ్ గుబ్బల మాధవ్ ఆధ్వర్యంలో నాటారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగరాజు గ్రామ మహిళలు పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## జగ్గయ్య చెరువులో ఘనంగా యోగేంద్ర మహోత్సవం



**గొల్లప్రోలు జూన్ 22 మనం న్యూస్ :** పిఠాపురం మున్సిపాలిటీపరిధిజగ్గయ్య చెరువు లో బాదం మాధవరావు హై స్కూల్ ఆవరణలో అంతర్జాతీయ యోగాంధ్ర వేడుకలు పిఠాపురం జనసేన పార్టీ ఇన్చార్జిమర్రెడ్డిశ్రీనివాసరావుఆధ్వర్యం లో పిఠాపురం జనసేన టిడిపి బిజెపి పార్టీల నేతలతో అంతర్జాతీయ యోగాంధ్ర కార్యక్రమాన్ని ఇన్చార్జి మర్రెడ్డి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి పలువురు అధికారులు జనసేన పార్టీ నాయకులు కూటమి సభ్యులు జనసేన పార్టీ కార్యకర్తలు వీర మహిళలు హై స్కూల్ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు రాజకీయపార్టీలపెద్దలు, పెత్తందారు లు పిల్లా శివశంకర్ బొజ్జలవరాజు కురుమల రాంబాబు చెల్లి పోయినవ్ సతీషు బస్సా చిట్టిబాబు మామిడాల సూరిబాబు బలిరెడ్డి గంగబాబు తదితరులుయోగాంధ్రకార్యక్రమంలో పాల్గొన్నారు.

# నీటి వనరులను సంరక్షించుకోవాలి

### ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకోవాలి

### ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె రామచంద్ర






**రాజమహేంద్రవరం, జూన్ 22, మనం న్యూస్ :** నీటి వనరులను సంరక్షించుకోవాలని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ కె రామచంద్ర పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ యొక్క ఉత్తర్వుల మేరకు ప్రతి శనివారము స్థానిక ప్రభుత్వ అటానమస్ కళాశాల రాజమండ్రి వారు డాక్టర్ రామచంద్ర ఆర్కే ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమమును ప్రతి మూడో శనివారమున అట్టహాసముగా జరిగించుచున్నారు. దీనిలో భాగముగా ఈరోజు నీరు - మీరు అనే నేపథ్యము ఆధారంగా లాలాచెరువు నుంచి గవర్నమెంట్ అటానమస్ కళాశాల రాజమండ్రి వరకు ర్యాలీని నిర్వహించ డమైనది. ఈ ర్యాలీ నందు విద్యార్థులు మరియు అధ్యాపక సిబ్బంది చక్కటి స్లోగన్స్ తో ఆశాంతము దిగ్విజయంగా నడిపించారు. అనంతరం కాలేజ్లో మెట్ కాఫ్ హాస్టల్ నందు విద్యార్థులని అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని ఉద్దేశించి ప్రిన్సిపాల్ నీటి యొక్క ఆవశ్యకతను, ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు వారు గీసిన మరియు తయారుచేసిన పోస్టర్లను ప్రదర్శన చేయడం జరిగినది. తదుపరి మియావాకి ప్రాంతంలో మొక్కలను నాటడం జరిగినది. విజయశాంతి మరియు దుర్గా లక్ష్మీ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను పిల్లలతో చేయించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమమును సాసా కోఆర్డినేటర్ జి రవితేజ మరియు కమిటీ సభ్యులు చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుభాషిని దేవి, లెఫ్టినెంట్ ఇసుబ్ భాష, డాక్టర్ మల్లికార్జున, మురళీకృష్ణ, డాక్టర్ భవాని, డాక్టర్ అనూష, దుర్గా లక్ష్మీ, కాలేజీ విభాగాతిపతులు, ఎన్ సి సి, ఎన్ఎస్-ఎస్, వై ఆర్ సి విద్యార్థులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అట్టహాసంగా శ్రీ నాగ సత్తెమ్మ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు





**జగ్గయ్యపేట జూన్ 21 మనం న్యూస్** జగ్గయ్యపేట పట్టణ సమీపంలోని విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ జేఎల్ఎం క్వార్టర్స్ ప్రాంగణం లో గల శ్రీ నాగ సత్యమ్మ అమ్మవారి 14వ వార్షికోత్సవ వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. శ్రీ నాగ సత్తెమ్మ అమ్మవారి కి ఉదయం పంచామృత అభిషేకం ప్రత్యేక పూజలు అలంకారాలను ఆలయ అర్చకులు టి ఎల్ ఎన్ ఆచార్యులు, సంపత్ జానకిరామ్ లు నిర్వహించారు. అనంతరం జరిగినచండీ హోమ పూజా కార్యక్రమాల్లో జేఎల్ఎం ఇన్చార్జ్ కిరణ్ కుమార్ పాల్గొ ని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్టీల్ ప్లాంట్ పూర్వ ఉద్యోగ అధికారి సి ఎన్ ఎస్ శాస్త్రి, లక్ష్మి దంపతులద్రవ్య సహాయంతో చింత శివయ్య ఆధ్వర్యంలో అమ్మవారికి చండీ హోమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో జేఎల్ఎం పూర్వ ఉద్యోగులు వి ఆంజనేయులు తదితర ఉద్యోగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# ఏ.సీ బస్సుల్లో టికెట్ ఛార్జీలో10 నుండి 20శాతం వరకు రాయితీ




**అమలాపురం జూన్ 21 మనం ప్రతినిధి :** అమలాపురం డిపో నుండి హైదరాబాదు, విజయవాడ మరియు విశాఖపట్నములకు నడుపబడుచున్న ఏసి బస్సులు అమరావతి, నైట్ రైడర్ మరియు ఇంద్ర సర్వీసుల్లో ప్రయాణికులకు టికెట్ చార్జీలో 10 శాతం నుండి 20శాతం వరకు రాయితీ కల్పిస్తున్నట్లు, అమలాపురం డిపో నుండి హైదరాబాదుకు నడుపుతున్న ఏ.సి. బస్సులైన అమరావతి మరియు నైట్ రైడర్ సర్వీసులలో ప్రయాణ చార్జీలో 20 శాతం రాయితీ, అమలాపురం డిపో నుండి వయా రావులపాలెం మీదుగా శంషాబాదు కు ఆపరేట్ చేస్తున్న ఇంద్ర సర్వీసులో ( సర్వీసు నం: 2562 %డ%2563 ) ప్రయాణ చార్జీలో 15శాతం రాయితీ , అంతే కాకుండా అమలపురం నుండి విజయవాడ మరియు విశాఖపట్నం రూటులలో నడుపుతున్న ఇంద్ర ఏ.సి. సర్వీసులలో ప్రయాణ చార్జీలో 10శాతం రాయితీ కల్పిస్తున్నామని, ఈ అవకాశం ఈ నెల 26 నుండి వచ్చే నెల 24 వరకు అమలులో ఉంటుందని, కాబట్టి ప్రయాణికులు ఈ సదావకాశాన్ని వినియోగించు కోవాలని ఎస్ టి పి రాఘవ కుమార్,అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజా రవాణాధికారి తెలియజేసినారు.

# మండల వ్యాప్తంగా యోగా కార్యక్రమాలు



**కాట్రేనికోన జూన్ 21 మనం న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా కాట్రేనికోన జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో శనివారం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు యోగాసనాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల అభివృద్ధి అధికారి ఎస్ వెంకటాచలం, మండల విద్యాశాఖ అధికారి ఎం వెంకటరమణ,నాయకులు మాజీ రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ నాగిడి నాగేశ్వరరావు,కాట్రేనికోన ఎంపీపీ కొల్లాటి సత్యవతి సత్యం, కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్,నీటి సంఘం నాయకులు వాసంశెట్టి రాజేశ్వరరావు,హై స్కూల్ విద్యార్థులు,ఉపాధి హామీ కూలీలు,సచివాలయ సిబ్బంది,రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాట్రేనికోన మండలం లోని 16 పంచాయతీ లలో శనివారం యోగా కార్యక్రమాలు నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, ప్రజలు యోగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# లక్కవరంలో యోగాంధ్ర



**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 21(మనం న్యూస్):** 11వఅంతర్జాతీయ యోగదినోత్సవం సందర్భంగా జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం హై స్కూల్ గ్రౌండ్లో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించిన అధికారులు కూటమి నాయకులు ఈ యోగాంధ్ర కార్యక్రమంలో ఆల్ డిపార్ట్మెంట్స్ పాల్గొన్న 500 మంది.

# సంపూర్ణ ఆరోగ్యానికి యోగా అత్యవసరం

### యోగా గురూజీ డి. వి. రమణ



**హనుమాన్ జంక్షన్ : జూన్ 21 మనం న్యూస్ :** పుట్టగుంట సతీష్ కుమార్ పెట్రోల్ బ%శీ%క్ ఆవరణలో తెలుగు దేశం, బి జె పి, జనసేన సంయుక్తంగా ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమం విజయవంతమైంది. ముందుగా రిటైర్డ్ ప్రిన్సిపాల్, యోగా గురూజీ దొడ్డపనేని వెంకట రమణ యోగా గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో యోగా గురూజీ నరహరశెట్టి రామకృష్ణ వివిధ రకాల ఆసనాలు వేసి లాభ నస్టాలు వివరించారు. ఈ కార్యక్రమాన్ని అట్లూరి శ్రీనివాసరావు, తోట మురళీధర్ తదితరులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చలమలశెట్టి రమేష్ బాబు, వీరమాచినేని సత్యప్రసాద్, దయాల రాజేశ్వరరావు ,మూల్పూరి సాయి కళ్యాణి , గార్లపాటి రాజేశ్వరరావు, వేగిరెడ్డి పాపారావు, జింకా నాలగామరాజు, ఎదురువాడ శ్రీనివాసరావు, మొవ్వా బుజ్జి , చలసాని శ్రీనివాసరావు, యలమంచిలి శ్రీరామ చంద్ర మూర్తి, అల్లంశెట్టి శ్రీనివాసరావు, మిక్కిలినేని మురళి, వేములపల్లి శ్రీనివాసరావు,తాడి రంగారావు, నూకల బాలాజీ , గుమ్మడి శేషగిరి, చెరుకూరి రాము తదితరులు యోగా వేడుకల్లో పాల్గొన్నారు.ద

# గెద్దనపల్లి పంచాయతీ లో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ,యోగా దినోత్సవం





**కాట్రేనికోన జూన్ 21, మనం న్యూస్ ::** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం అమలు జరుప తలపెట్టిన స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛా ఆంధ్ర కార్యక్రమం ను శనివారం గెద్దన పల్లి పంచాయతీ నందు నిర్వహించారు కాట్రేనికోన ఎంపీడీఓ ఎస్ వెంకట చలం , డిప్యూటీ ఎంపీడీఓ బి మమత సూచనలు మేరకు కార్యక్రమం ను నిర్వహించారు . సర్పంచ్ దంతులూరి సీతా రామ కృష్ణం రాజు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి ఎం టి వి వర్మ తెలిపారు. కార్యక్రమం లో భాగంగా పరిశుభ్రత కొరకు పాటించాల్సిన అంశాలు తెలిపారు, చెత్తను ఇష్టానుసారం ఎక్కడ బడితే అక్కడ వేయకుండా చెత్త బుట్ట లో వేసి అనంతరం పంచాయతీ పారిశుధ్య వాహనం లో వేయాలని ఎంపీడీఓ చలం సూచించారు.. వర్షం నీరు భూమి లోకి ఇంకి భూగర్భ జలాలు పెరిగే విధంగా ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు తవ్వుకోవాలని, ప్లాస్టిక్ వాడకుండా చేతి సంచి వాడాలని తెలిపారు . అనంతరం పచ్చదనం కొరకు ప్రతి ఇంటి వద్ద ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షణ చేయాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్, బీట్ ది హీట్ ప్రతీజ్ఞ చేశారు. అనంతరం గ్రామ స్థాయిలో ప్రజలకు పరిశుభ్రత కోసం అవగాహనా కొరకు ర్యాలీ నిర్వహించారు . చెత్త వేయకు -గ్రామాలను కలుషితం చేయకు, చెత్తను రోడ్డు పై వేయకు -గ్రామానికి చెడ్డ పేరు తేవద్దు అంటూ నినాదాలు చేస్తూ అవగాహనా కల్పించారు . అనంతరం యోగా దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమం నిర్వహించారు.

మండల వ్యవసాయ అధికారి గెద్దనపల్లి యోగా ప్రత్యేక అధికారి మృదుల సూచనలు మేరకు యోగా కార్యక్రమం నిర్వహించారు. యోగా ఆసనాలు వేశారు ఈ కార్యక్రమం లో , సర్పంచ్ దంతు లూరి సీతా రామ కృష్ణం రాజు, ఉప సర్పంచ్ పట్టా లక్ష్మణ స్వామి, నీటి సంఘం అధ్యక్షులు పిన్నమరాజు రంగ రాజు,మాజీ సర్పంచ్ లు కముజు లక్ష్మి రమణ రావు, గిడ్డి వెంకట రమణ నాగ రాజు, స్థానిక నాయకులు గోడి వెంకట రావు, సంసాని మోహన్ కృష్ణ దండు వాసు రాజు కొవ్వూరు వెంకట్ (ఏసు రాజు ), సంసాని గంగాధర్ రావు, పోతాబత్తుల నారాయణ రావు, సచివాలయం సిబ్బంది జే కిరణ్, డి ప్రవీణ్ కుమార్, ఐ హిమా రాణి, పంచాయతీ సిబ్బంది గుమస్తా కోరుమిల్లి శ్రీనివాస్, పెన్మాత్సా వెంకట సూర్యనారాయణ, పలివెల సత్తిబాబు అంగన్వాడీ కార్యకర్తలు,యానిమేటర్స్,ఉపాధి హామీ మేట్స్ , మహిళలు, గ్రీన్ అంబాసిడర్ లు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో యోగాంధ్ర అవగాహన ర్యాలీ

**గొల్లప్రోలు, జూన్21, మనం న్యూస్:** .కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా ప్రవేశపెట్టిన 11వ. అంతర్జాతీయ యోగ దినోత్సవం.భారత. ప్రధానమం త్రి నరేంద్ర మోడీ. ప్రవేశపెట్టిన యోగాంధ్ర మహోత్సవాలు దేశమంతటా ఘనంగా నిర్వహించారు దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 11వ అంతర్జాతీయయోగదినోత్సవం జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు ఎక్కడికిఅక్కడ అట్టహాసంగా చేపట్టారు. శనివారం ఉదయం 6 గంటలకు పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు నగర పంచాయతీ కార్యాలయంనం దు. కమిషనర్ కన్నారావు ఆధ్వర్యం లో. మెయిన్ రోడ్ గొల్లప్రోలుతాసిల్దా ర్ కార్యాలయంవరకు కూటమి నేతలు యోగేంద్ర అవగాహన ర్యాలీ నిర్వహించారుఅనంతరం తాసిల్దార్ కార్యాలయంవద్ద కూటమినేతలతో ప్రజలు మానవహారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కూటమినేతలు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండ్రసుబ్బారావు జనసేన పార్టీ సీనియర్






నాయకుడు కడారితమ్మయ నాయుడు జనసేన పార్టీ సీనియర్ నాయకుడుబసాచిట్టిబాబు బలిరెడ్డి గంగ బాబు పర్ల రాజా మామిడాల సూరిబాబు దండు వీరబాబుబు డంకా యలదొరబాబు మొగలిరాజేష్ నాయు డు సీనియర్ జనసేనపార్టీనాయకు డు.కొసిరెడ్డి సూరిబాబు.తలారి శ్రీని వాస్ పేకెట్ సుబ్రహ్మణ్యం మర్రి చిన్న హరిపిచిన్నాబ్రదర్స్ పెద్దిశెట్టి అర్జున గల్లి పల్లి పెద బాబి పలువురు వీర మహిళలు జనసేనపార్టీ అభిమానులు పవన్ కళ్యాణ్ మిత్రమండలి సభ్యులు. పట్టణ ప్రాంతాలలో 64 చోట్ల అంతర్జాతీయ. యోగామహోత్సవ డోక్రా మహిళలు ప్రజలు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు, ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు ఇలా ప్రసంగించారు ప్రజలంతా యోగాంధ్ర కార్యక్రమాన్ని అవగాహన చేసుకుని భాగ స్వాములవ్వటం మన అందరి అదృష్టంగా భావిస్తున్నానని తెలుగుదేశం పార్టీనేత సుబ్బారావు పేర్కొన్నారు.

# ఆక్రమణలు తొలగింపు

## పాదచారులకు, వాహన చోదకులకు ఇక్కట్లు.

## దృష్టి సారించిన వన్ టౌన్ పోలీసులు

**విజయవాడ, జూన్ 21 (మనం ప్రతినిధి) :** 30 అడుగుల రోడ్డు... 20 అడుగులు ఆక్రమణలే... ఇక ఆపై మిగిలింది 10 అడుగులే... వాహనాలు ఏ విధంగా ప్రయాణిస్తాయి... ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరు... విచ్చలవిడిగా ఆక్రమణలు ప్రోత్సహిస్తున్నది ఎవరు.... పాద చారులు, వాహన చోదకుల నుంచి విన్నపాల నేపథ్యంలో ఆక్రమణలు తొలగించే కార్యక్రమానికి వన్ టౌన్ పోలీసులు శ్రీకారం చుట్టారు. వన్ టౌన్ ప్రాంతం అనగానే చిన్న రోడ్లు అనే భావనలోనే ఉన్నారు తప్ప నిజానికి ఆ రోడ్లు సైతం పెద్ద రహదారులే.. 30 అడుగుల నుంచి 40 అడుగుల వరకు పలుచోట్ల రోడ్లు వెడల్పు ఉన్నప్పటికీ రోడ్డుకి ఇరువైపులా ఆక్రమణలు జరగడంతో ఆ రోడ్లన్నీ 10 అడుగుల రోడ్డుగా మారిపోయాయి.

**వన్ టౌన్ సిఐ గురు ప్రకాష్ ప్రత్యేక చొరవ**

**పశ్చిమ ఏసీపి దుర్గారావు,**

వన్ టౌన్ ప్రాంతంలోని ట్రాఫిక్ సమస్యపై ఆక్రమణల పరంపరపై విజయవాడ పశ్చిమ ఏసిపి దుర్గారావు ప్రత్యేక దృష్టి సారించారు. ఏసీపీ దుర్గారావు, వన్ టౌన్ సిఐ గురు ప్రకాష్ ఆదేశాల మేరకు వన్ టౌన్ లోని వివిధ రహదారులు ఆక్రమణలు



తొలగించే కార్యక్రమానికి వన్ టౌన్ పోలీసులు శ్రీకారం చుట్టి ఆక్రమణలు తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. వన్ టౌన్ ఏఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాత శివాలయం వీధి, ఐరన్ సెంటర్, మెయిన్ బజార్ లోని పలు ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించారు.

**ఆక్రమణ చేపడితే కఠిన చర్యలు :**

ప్రయాణికులకు పాద చారులకు ఇబ్బందులు కలిగించే విధంగా రోడ్డుకు అడ్డంగా ఆక్రమణలు చేపడితే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసు వారు హెచ్చరించారు. ఆక్రమణలు తొలగించిన పోలీసువారికి ఏసీపి, దుర్గారావు, సి ఐ గురు ప్రకాష్, వన్ టౌన్ పోలీస్, ట్రాఫిక్ అధికారులకు, సిబ్బందికి ప్రయాణికులు స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పశ్చిమలో పండుగ వాతావరణంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం

- భీమవరంలో 8 వేల మందితో కనువిందుు చేసిన యోగ అబ్యాసన
- పశ్చిమగోదావరి జిల్లా అంతట సుమారు 8 లక్షల మందితో 4,835 ప్రదేశాల్లో యోగ నిర్వహణ
- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**భీమవరం, జూన్ 21 మనం బ్యూరో :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లాలో వేలాది మంది యోగాభ్యాసనలో పాల్గొనడం పండుగ వాతావరణం తలపించింది. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వ్యక్తిగత పర్యవేక్షణలో భీమవరం కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించిన యోగ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ పాల్గొన్నారు. విశాఖలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్న యోగా కార్యక్రమాన్ని అనుసరిస్తూ యోగా అభ్యసనాలు కొనసాగిన తీరు అత్యద్భుతంగా ఉంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రధాని ఆకాంక్ష మేరకు ముఖ్యమంత్రి ఆదేశాలతో గత నెల రోజులుగా జిల్లా వ్యాప్తంగా యోగ అభ్యసన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించు కోవడం జరిగిందన్నారు. ఈరోజు జిల్లా వ్యాప్తంగా 4,835 ప్రదేశాలలో సుమారు 8 లక్షల మంది, భీమవరం పట్టణంలో 8 వేల మందితో పెద్ద ఎత్తున యోగ కార్యక్రమం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. నేర్చుకున్న యోగ అభ్యాసన నిలిపివేయకుండా ప్రతిరోజు యోగాభ్యాసం చేసి సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. నెల రోజులు పాటు నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాలను విజయవంతం చేసినందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు, జిల్లా అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేసారని కితాబిచ్చారు. విద్యార్థిని, విద్యార్థులు ప్రతిరోజు యోగా చేయాలని, తద్వారా శారీరిక ధృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కలిగి చదువుపై దృష్టి కేంద్రీకరించడానికి వీలవుతుం దన్నారు.

రాజ్యసభ సభ్యులు పాకా నారాయణ మాట్లాడుతూ ఆరోగ్య వంతమైన భారతదేశం కోసం ప్రధాని నరేంద్ర మోడీ యోగాకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా యువత మన దేశంలోనే అధికంగా ఉన్నారని వారందరినీ ఆరోగ్యవంతులను చేయడం ద్వారా ఆరోగ్య భారత్ గా తీర్చిదిద్దాలనేదే మోడీ ఆశయం అన్నారు. ఈ రోజున 175 దేశాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో గత నెల రోజుల నుండి నిరంతరాయంగా యోగ అభ్యసన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించిన కలెక్టర్, జాయింట్ కలెక్టర్లను పాక అభినందించారు.

అనంతరం గత నెల రోజులుగా గ్రామ, మండల, జిల్లాస్థాయిలో నిర్వహించిన యోగ పోటీల్లో జిల్లాస్థాయిలో వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి





ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డిఓ కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, డ్వామ పీడీ డా. కే సి హెచ్ అప్పారావు, జిల్లా టూరిజం అధికారి ఎ.వి అప్పారావు, డీఈవో ఇ.నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ కళాశాలల, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పట్టణ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

## యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే రాజగోపాల్ తదితర ప్రముఖులు

**జగ్గయ్యపేట జూన్ 21 మనం న్యూస్ :** అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని జగ్గయ్యపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కెట్ యార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెడీసీసీ బ్యాంక్ చైర్మన్ ,మాజీ మంత్రి నెట్టెం రఘురాం , జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ ,జగ్గయ్యపేట మునిసిపల్ చైర్మన్ రాఘవేంద్ర రంగాపురం ,వైస్ చైర్మన్లు,కౌన్సిలర్లు, సీఐ పి వెంకటేశ్వర్లు, ఎంఆర్ఓ మనోహర్ తదితర అధికారులుప్రముఖులు పట్టణంలోని పలు పాఠశాలల నుంచి వేలాది మంది విద్యార్థిని విద్యార్థులుహాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు 4,000 మంది పైగా ప్రజలు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, మహిళలు, పెద్దలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో యోగాసనాలు వేసి యోగా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యుల శ్రీరాం రాజ్‌గోపాల్ మాట్లాడుతూ "గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి వల్ల యోగా విశ్వవ్యాప్త గుర్తింపు పొందిందని, గౌరవనీయ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో ఆరోగ్యం,





సంక్షేమం ప్రధాన ప్రాధాన్యతగా కొనసాగుతోందని,యోగా సాధనతో మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం, రోగనిరోధక శక్తి పెరుగుతాయని,ఒత్తిడి, అలసట తగ్గి, జీవనశైలి సంబంధిత వ్యాధులు దూరమవుతాయని, అందరూ యోగా ను ప్రతిరోజూ ఆచరించాలని పిలుపునిచ్చారు. కెడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రేరణతో యోగా ఒక గ్లోబల్ ఉద్యమంగా మారింది అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంతో రాష్ట్రంలో ఆరోగ్యం, సంక్షేమం ప్రోత్సహించ బడుతున్నాయి అన్నారు. యోగా ద్వారా రక్తప్రసరణ మెరుగుపడటం, శ్వాసకోశ సామర్థ్యం పెరగటం, మానసిక ఆరోగ్యం మెరుగవ్వటం వంటి ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. ఈ తరహా కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం సమాజ ఆరోగ్యానికి దోహదపడుతుంది." అని నెట్టెం రఘురాంతెలియజేశారు. మునిసిపల్ చైర్మన్ రాఘవేంద్ర రంగాపురం మాట్లాడుతూ "యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు, అది 'ప్రాణానికి ప్రాణం'వంటిది. ఇది ఒక సమగ్ర జీవన పద్ధతి, ఒక వ్యక్తి తన శరీరంపైనే కాదు, మనసుపైన కూడా నియంత్రణ సాధించుకునే శక్తివంతమైన వ్యవస్థ. యోగా ప్రతి పాఠశాలలో బోధించబడాలని, ప్రతి పాఠశాలలో రోజుకు కనీసం ఒక గంట యోగా తరగతి ఉండాలని మేము దృఢంగా నమ్ముతున్నా అని ఈ అంశంపై మునిసిపల్ కౌన్సిల్ తరపున మన ప్రియమైన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కి ఒక వినతిపత్రం సమర్పిస్తాము అన్నారు . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల మార్గదర్శకత్వంలో ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తూ, ప్రజలకు ఆరోగ్యం మరియు సుఖశాంతి అందించేందుకు మునిసిపాలిటీ కట్టుబడి ఉంది." అని అన్నారు. ప్రజలంతా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసినందుకు పురపాలక సంఘ కమిషనర్ టి వెంకట కృష్ణారావు ,అధికారులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగ డే వేడుకలు





**జగ్గయ్యపేట జూన్ 21 మనం న్యూస్ :** ప్రపంచ యోగ డే సందర్భంగా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్. కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు లక్ష్మి. ఆధ్వర్యంలో జల యోగాసనాలు మహోత్సవం నిర్వహించారు. పట్టణశివారు ప్రాంతం పాలేరు నందు వైభవంగా జల యోగాసనాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో యోగ శిక్షకులు మరియు సీనియర్ స్విమ్మర్ సిద్దేపల్లి ఆదిలక్ష్మి. యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమృతాసనము మరియు నీటిలో తేలియాడే పద్మాసనము. మహిళలు 26 పురుషులు 22 మరియు బాల బాలికలు.8 మొత్తం 56 గురి తో ఏటువంటి ఆసరా లేకుండా నీటిలో తెలియాలి యా డుతు యోగాసనాలను వేశారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ప్రవహించే నీటిలో తెలియాడు పద్మాసనము. ఇంత ఎక్కువమందితో నిర్వహించి అరుదైన కొత్త ఒరవడిని మరియు కొత్త రికార్డును డ్రీమర్ స్విమ్మింగ్ అసోసియేషన్ వారి నెలకొల్పడం జరిగింది అని నిర్వాహకులు తెలిపారు, యోగ తోమానసిక మనోధైర్యం ,మానసిక ఒత్తిడి నుండివిముక్తి పొందగలరని అసోసియేషన్ సభ్యులు మరియు ప్రముఖులు ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..

## సాయిరాజ్, తాసిల్దార్ పోలవరం..

## ఎంపిడిఓ శ్రీనివాస్ బాబు ఆధ్వర్యంలో యోగేంద్ర కార్యక్రమం..






**పోలవరం, జూన్ 21 (మనం న్యూస్):** పోలవరం మండలంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పోలవరం ఎంపిడిఓ చెరుకూరు శ్రీనివాస్ బాబు ఆధ్వర్యంలో యోగేంద్ర కార్యక్రమంలో భాగంగా పలు యోగ ఆసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలవరం తాసిల్దార్ సాయిరాజ్, పోలవరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.కె వలి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. యోగ మాస్టర్ బీర విజయ్ కుమార్ బాబు పర్యవేక్షణలో స్కూల్ విద్యార్థులు, వివిధ శాఖల ఉద్యోగులు, కూటమి నాయకులు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సాయిరాజ్ మాట్లాడుతూ ప్రతిరోజు క్రమశిక్షణతో యోగాను అభ్యసిస్తే ఆరోగ్యవంతులు కాగలరని, తద్వారా మానసిక ఒత్తిడి, చికాకులను జయించవచ్చు అని అన్నారు. యోగా, ధ్యానం చేయడం వలన మానసిక ఒత్తిడిని జయించవచ్చని, దీర్ఘకాలిక రోగాలను నియంత్రించవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రతిరోజు తప్పకుండా యోగాను చేసి ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని, పోలవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొడ్డు కృష్ణ, తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు సీనియర్ టిడిపి నాయకులు కుంచె దొరబాబు, నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వెంకటేశ్వరరావు, వెలుగు ఏపీఎం జేమ్స్, బిజెపి నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు నల్ల రాంబాబు, పోతుల శ్రీను, పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం








**మైలవరం జూన్ 21 మనం న్యూస్:** స్థానిక లకి రెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల యన్.యస్.యస్. యూనిట్, మరియు స్పోర్ట్స్ విభాగాల ఆధ్వర్యంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కి యోగా వల్ల కలిగే లాభాలని, ధ్యానం వల్ల కలిగే ఉపయోగాలను వివరిస్తూ ధ్యానం చేయిస్తూ వివిధ యోగాసనాలను నేర్పించారు. ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ యమ్ మాణిక్యాలరావు ప్రసంగిస్తూ ఎటువంటి ఖర్చు లేకుండా క్రమ శిక్షణ తో యోగాను అభ్యసిస్తే ఆరోగ్య వంతులు కాగలరని తద్వారా మానసిక ఒత్తిడిని చిరాకులను జయి%శీ%చవచ్చున్నారు. యన్.యస్.యస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.శివహరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగాను దినచర్యలో చేర్చి ఉదయం లేవగానే యోగాను ఆచరించడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉంటుందని, దీర్ఘకాలిక రోగాలు బి.పి, షుగర్ లను నియంత్రించవచ్చు. యోగా మాస్టర్ పర్యవేక్షణలో అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది యోగాసనాలు ఎంతో చక్కగా వేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.అప్పారావు, డీన్స్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తపట్టిసీమలో స్వర్ణ ఆంధ్ర

## – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం.. మైగాపులు విజయదుర్గ, సర్పంచ్ కొత్త పట్టిసీమ..



**పోలవరం,జూన్ 21(మనం న్యూస్ ):** పోలవరం మండలంలోని కొత్త పట్టిసీమలో సర్పంచ్ మైగాపుల విజయ దుర్గ ఆధ్వర్యంలోస్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీలో తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన కల్పించిన సర్పంచ్ ప్రజలకు డస్ట్ బిన్నులను పంపిణీ చేశారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పారవేయడం వలన పారిశుధ్యం లోపించి ప్రజలు అనారోగ్యానికి గురవుతారని సర్పంచ్ అన్నారు. తడి పొడి చెత్తను వేరుచేసి డస్ట్ బిన్ లో వేయాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి విజయలక్ష్మి, మాజీ సొసైటీ అధ్యక్షులు, వైసిపి నాయకులు మైగాపుల దుర్గాప్రసాద్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ప్రశాంతత - ఒమ్మి రఘురామ్.






**జగ్గంపేట.జూన్ 21.మనం న్యూస్. :** జగ్గంపేట: వివేకానంద విద్యా సంస్థల్లో ఘనంగా యోగా డే అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు జగ్గంపేట వివేకానంద విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ యోగ అనేది మన శారీరిక మానసిక ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని, మనిషి ప్రశాంతంగా బ్రతకడానికి, తన మీద తాను నియంత్రణ సాదించాడనికి,ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి యోగా ఉపయోగపడుతుందని అన్నారు. మనిషికి శారీరక వ్యాయామం ఎంత అవసరమో మానసిక వ్యాయామం కూడా అంతే అవసరం కాబట్టి అందరూ యోగ సాధన చేసి ఆరోగ్యం పొందాలన్నారు, ఆరోగ్యం గా ఉంటేనే ఎవరైనా లక్ష్యాలు చేరుకోగలమని,ఈరోజు మన ప్రధాని నరేంద్రమోడీ గారు మన రాష్ట్రంలో విశాఖపట్నం లో ఈ యోగ సంబరాలలో పాల్గొనడం మనందరికీ ఆనందదాయకం మరియు గర్వకారణం అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు పలు యోగాసనాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం









**పాలకొల్లు, జూన్ 21, మనం ప్రతినిధి:** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పరిసర ప్రాంతాల్లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం అటహాసంగా సాగింది. అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో యోగ కార్యక్రమాలు నిర్వహించారు. నరసాపురం వై ఎన్ కళాశాలలో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్,ఆర్ డి ఓ దాసి రాజు, చిన్నమిల్లి సత్య నారాయణ,వైఎస్ పాలెం లో కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు పాల్గొన్నారు. పాలకొల్లు ప్రభుత్వ కళాశాల, మాంటిసోరిస్ స్కూల్, ఎస్ కె పి స్కూల్, లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అన్ని సచివాలయాలు సచివాలయం ప్రాంగణాల్లోనూ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది.

మనం
ఆదివారం 22 - 06 - 2025

# అమలాపురం లో 11 వ యోగ దినోత్సవం కార్యక్రమం



**అమలాపురం జూన్ 21 మనం ప్రతినిధి :** శ్వాసపై ధ్యాసతో సుసం పన్న ఆరోగ్యాన్ని బాటలు వేసే యోగా ఔన్నత్యాన్ని ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ చేరువచేసే ఉద్దేశం తో గౌరవ ముఖ్య మంత్రి మార్గనిర్దేశనంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్య క్రమాలను విజయవం తంగా నిర్వహించారని స్థానిక పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ పేర్కొన్నారు. శనివారం 11వ అంత ర్జాతీయ యోగ దినోత్స వం వేడుకలలో భాగంగా ఆయన కిమ్స్ కళాశాల నందు జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కామన్ ప్రోటోకాల్ యో గాసనా లు వేసే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వర్షం పడి ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ అధికారులు ప్రజలు 5వేల మంది పాల్గొని నిల బడి యోగాసనాలు వేస్తూ ప్రక్రియను విజ యవంతం చేయడం ఎంతో గర్వకారణమ న్నారు. రోజువారీగా ఒక్కొక్క ఇతివృత్తం తో యోగా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా దిగ్విజ యంగా నిర్వహించార న్నారు. యావత్ ప్రపం చానికే యోగా నేర్పిన విశ్వ గురువు భారతదేశ మన్నారు మానవాళికి మానసిక శారీరక సౌభా గ్యాన్ని ప్రసాదించే శక్తివం తమైన దివ్య ఔషధం యోగా అన్నారు. రోజు వారి ఇతివృత్తాలతో రైతులు, కార్మికులు, ఉపాధి హామీ శ్రామికులు, సీనియర్ సిటిజన్స్ ఇలా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను ఈ థీమ్ యోగాను నిర్వహిం చినట్లు తెలిపారు వాడపల్లి, దాక్షారామం, అంతర్వేది దేవాలయాలలోని అంతర్వేది బీచ్ ప్రాం తాల్లోనూ యోగా విశిష్టతను వివరించి యోగా ప్రయోజనాలపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పించడం జరిగిందని, ప్రజలు తమ జీవనశైలిలో యోగాను భాగం చేసు కొని జీవితాంతం అభ్య సించేలా కృషి జరిగింద న్నారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లా డుతూ భారతీయ వారసత్వ సంపద అయిన యోగాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ విభాగం ద్వారా నెలరోజులపాటు చైతన్య కార్యక్రమాలు ప్రజలు ఆచరించేలా వివిధ రకాలుగా నిర్వహించిందన్నారు యోగాభ్యసనతో శారీరక, మానసిక ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడం తో పాటు అభ్యసన వేయించడం జరిగిం దన్నారు. నిపుణులు రూపొం దించిన 45 నిమిషాల నిడివి తో ఉన్న కామన్ యోగా ప్రోటోకాల్ ఆధారంగా యోగాస నాలునేర్పించడం జరిగిందన్నారు యోగాను ప్రతి వర్గానికి చేరువచేయ డంలో సమష్టి భాగస్వామ్యం తో అందరం కలిసి యో గాంధ్రను విజయవంతం చేశారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి ప్రసంగిస్తూ యోగా డేను ఒక్క రోజుకే పరిమితం చేయకుండా యో గా గొప్పతనాన్ని ప్రజలందరికీ వివరించి అన్ని వర్గాల ప్రజలు జీవితంలో యోగా అంతర్భా గం చేసుకోవాలన్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించే దిశగా ఈ ఏడాది ఏపీలో యోగా డే ను నిర్వహించా లన్న ప్రధాని ఆకాంక్షల మేరకు విశాఖపట్నం ఆర్కే బీచ్ లో ఐదు లక్షల మందితో కార్యక్ర మాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు. యోగా ను ప్రతి ఒక్కరూ జీవనశైలిలో భాగం చేసుకోవాలని శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరో గ్యాన్ని మెరుగుపరు చుకునేలా జూన్ 21 తర్వాత 9వ తరగతి చదువుతున్న పిల్లలకి పాఠ్యాంశాల్లో యోగాను అంతర్భాగం చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. యోగా ద్వారా మానసిక, శారీరక ఆనందం కలుగు తుందన్నారు. ఆరోగ్యంగా జీవించడంలో కంటే మించిన సంపద లేదన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాల న్నారు. సాంస్కృతిక వారస త్వ సంపద అయిన యోగ సాధనను ప్రపంచానికి చాటి చెప్పడంలో గౌరవ ప్రధాని సఫలీకృతులు అయ్యార న్నారు శరీరం లో ఉన్న అన్ని వ్యవ స్థలకు నూతన ఉత్తేజా న్ని ఇచ్చే శక్తి యోగాసనాలకు ఉందని ఒత్తిడి లేని జీవితంలో అడుగుపెట్ట నివ్వకుండా యో గాసనాలు రక్షణ కవచల్లాగా పనిచేస్తాయన్నారు. తొలుత యోగాసనాలు వేయించి యోగ సంకల్ప ప్రతిజ్ఞ చేయిం చారు. యోగా మాస ఉత్స వాలు దిగ్విజయంగా జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో చైతన్య వైద్య కళాశాల ఫౌండర్ చైతన్య రాజు, మెట్ల రమణబాబు డిఆర్ఓ రాజకుమారి ఏవో కాశీ విశ్వేశ్వరరావు, డి ఎం అండ్ హెచ్ ఓ దుర్గారావు ద్వారా డీఈవో సలీం భాష, డ్వామా పిడి మధుసూదన్, యోగ మాస్టర్ వెంకటేశ్వరరావు ఆయుష్ వైద్య అధికారిని డాక్టర్ విజయ్ కుమారి జిల్లాస్థాయి అధికారులు మెడికల్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జీవో 46 వలన మాదిగలకు తీవ్ర అన్యాయం

### ప్రభుత్వం భర్తీ చేయబోయే అన్ని ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ నిబంధనలు వర్తింపజేయాలి

### ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులుపేరుపోగు వెంకటేశ్వరావు మాదిగ

**గాంధీనగర్ జూన్ 21 మనం న్యూస్** : గాంధీనగర్ ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ విద్యా,ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో1994 నుండి మాదిగల వాటాకై పోరాడుతున్న నేపథ్యంలో 1999 లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి ఎస్సి వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం చేయాలనే సంకల్పంతో రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా 2000 సంవత్సరంలో ఎస్సీ వర్గీకరణ చేయబట్టే, మాదిగ ఉపకులాలకు 22,500 ఉద్యోగాలు ఇ చ్చిన ఘనత చంద్రబాబు దే అని పేరు పోగు కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక శక్తులు 2004లో సుప్రీంకోర్టులో అడ్డుకున్నారని, 2011లో పంజాబ్ కు చెందిన దేవేందర్ సింగ్ ఎస్సీ వర్గీకరణ పై వేసిన కేసును సుప్రీంకోర్టు పరిగణలోకి తీసుకొని, 2024లో ఆగస్టు 1 న ఏడుగురు సుప్రీం కోర్ట్ న్యాయమూర్తుల ధర్మాసనం ఇ.వి. చెన్నయ్య వేసిన కేసును రద్దు చేస్తూ, ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ తీర్పునిచ్చింది. 2000 సంవత్సరం నాటి ఎస్సీ వర్గీకరణ క్రమబద్ధీకరణ చట్టం చెల్లుబాటులోకి వచ్చిందని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఏప్రిల్ 18 నుండి ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వచ్చిందని, దీనికంటే ముందే ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ జారీ చేయబడ్డాయనే ఉద్దేశంతో కొత్తగా సవరించిన ఎస్సీ వర్గీకరణ నిబంధనలు అమలు చేయకుండా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ షెడ్యూల్ కులాల గ్రూప్ 1,గ్రూప్ 2, గ్రూప్ 3, సర్వీసులలో వివిధ నోటిఫికేషన్ లతో షుమారు 1500 ఖాళీలను ప్రభుత్వం భర్తీ చేయబోతుంది. నూతనంగా సవరించిన నిబంధనలను అమలు చేయకుండా, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పాత పద్ధతిలోనే కొనసాగించడం వల్ల ఎస్సీ వర్గీకరణ చేశానని ప్రభుత్వం చెప్పుకున్నా మాదిగలకు ఉపయోగం ఏముందని పేరుపోగు ఆవేదన వ్యక్తం



చేశారు. వివిధ నోటిఫికేషన్ లతోపాటు పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ద్వారా భర్తీచేస్తున్న 6000 కానిస్టేబుల్ ఉద్యోగాల నియామకాలలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి. అత్యంత వెనుకబడిన మాదిగలకు సమాన అవకాశాలు కల్పించాలని, 30 ఏళ్లుగా పోరాడిన మాదిగల విషయంలో చట్టపరమైన సమస్యలు తలెత్తకుండా, సక్రమంగా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాల్సిన బాధ్యత చంద్రబాబు ప్రభుత్వానిదే నని పేరుపోగు తెలిపారు. మాదిగలకు, సమాన అవకాశాలు కల్పించి, సామాజిక న్యాయం చేస్తే, యావత్ మాదిగ జాతి చంద్రబాబును గుర్తు పెట్టుకుంటుందని పేరుపోగు వెంకటేశ్వరావు మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.వి.కృష్ణ, మందా నాగ మల్లేశ్వరరావు, చెట్టే సుజన రావు, వనం నాగేశ్వరరావు, విజయ్ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మా బ్రతుకుదేరువు పాడు చేయకండి: రజకులు ఆవేదన

### 40 సంవత్సరాలుగా ధోబీ ఘాట్ మా ఆదీనంలో ఉంది

### వృత్తి కనుమరుగుతున్న మాకు ఇదే జీవనాధారం

### ఈ స్థలం ఆక్రమించుకోవాలని కొందరు వ్యక్తులు చూస్తున్నారు



**యు కొత్తపల్లి మండలం జూన్ 21 (మనం న్యూస్) :** కొత్తపల్లి మండలం మూలపేట గ్రామానికి చెందిన రజకులు గత 40 సంవత్సరాలుగా ప్రకాష్ నగర్ ఏస్పిపేట కు అనుకోని ఉన్న స్థలంలో ఎన్నో సంవత్సరాలుగా అక్కడే బట్టలు ఉతుక్కొని ఆర పెడుతున్నామని గత మాజీ సర్పంచ్ కంబాల కనకరాజు రజకులను గుర్తించి 45 సెంట్లు స్థలం బ్రతుకుతెరువుకు కేటాయించారని అప్పటినుండి ఇప్పటివరకు ఎంతమంది సర్పంచ్లు వచ్చినా స్థలం కోసం ఎవరు మాట్లాడలేదని రజకులు తెలిపారు. ఈనాడు కొంతమంది వచ్చి ఈ స్థలం మాకు సంబంధం ఉందని చెప్పడం హాస్పదంగా ఉందని వారి తెలిపారు. రజకుల వృత్తి ఇప్పుడు ప్రస్తుతం కనుమరుగవుతుందని ప్రతి ఇంట్లో వాషింగ్ మిషన్ కరెంటు ఇస్త్రీ పెట్టి ఏసీలు ఉండటం వల్ల మా వృత్తి కనుమవుతుందని సరేనా ఉపాధి లేక కొన్ని కుటుంబాలు వలసలు వెళ్లిపోయాయని ప్రస్తుతం దీనిపై కొన్ని కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని మేము నమ్ముకుని ఉన్నామని అటువంటి దానికి మేము ఉంటున్న ఈ స్థలం లో కావాలని కొంతమంది ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని వారు ఆవేదన తెలిపారు. శనివారం నాడు ఉదయం కొంతమంది వ్యక్తులు వచ్చి మాపై దౌర్జన్యం చేశారని దీనిపై త్వరలోనే యు కొత్త పల్లి మండలం ఎమ్మార్వో మరియు ఎం డి ఓ ఎస్పై కలిసి మాకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తామని రజకులు తెలిపారు. ఒకప్పుడు సమాజంలో రజకులు అంటే గౌరవంగా ఉండేది శుభ కార్యక్రమం జరిగిన మరి ఏ విధమైన కార్యక్రమం జరిగిన రజకులే ముందుండి నడిపించే వారిని ఇది ఇంకా కొన్ని గ్రామాల్లో ఆచరణలో ఉందని రజకులు లేనిదే కొన్ని కార్యక్రమాలు జరగవని మేము ప్రస్తుతం ఉంటున్న ఈ స్థలంలో ప్రభుత్వం మాకు ఆర్థిక సహాయం చేయాలని దోబి ఘాట్ ఒక విద్యుత్ మోటారు షెడ్డు వివిధ రకాల పనిముట్లు కల్పించాలని రజకులు ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై త్వరలోనే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి ఈ స్థలం గురించి మా సమస్యలు వివరిస్తామని మాకు అందరూ సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై పాడ ఆఫీస్ లో ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పాకలపాటి సత్యనారాయణ పాకలపాటి లోవరాజు. చెల్లూరు లోవమ్మ .పాకల పాటి మహాలక్ష్మి .సుబ్బలక్ష్మి. అబ్బులు. రమణ .సావిత్రి .లక్ష్మి .లోకరాజు. వరలక్ష్మి. శ్రీను అనంతలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

# రోజూ రాత్రి ఫూట నిద్రకు ముందు ఈ నీళ్లను సేవించండి.. జరిగే అద్భుతాలు చూడండి..!

దాల్చిన చెక్కను ఎక్కువగా మనం మసాలా వంటకాల్లో వేస్తుంటాం. వెజ్ లేదా నాన్ వెజ్ ఏది వండినా సరే అందులో మసాలా అంటే కచ్చితంగా దాల్చిన చెక్క ఉండి తీరాల్సిందే. దీన్ని వేయడం వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే ఆయుర్వేద పరంగా దాల్చిన చెక్క ఎన్నో అద్భుతమైన గుణాలను కలిగి ఉంటుంది. దీన్ని పలు ఆయుర్వేద ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. అయితే దాల్చిన చెక్కను వేసి మరిగించిన నీళ్లను రోజూ రాత్రి పూట తాగుతుంటే ఎన్నో లాభాలు ఉంటాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఈ నీళ్లు మనకు అనేక లాభాలను అందిస్తాయని వారు అంటున్నారు. దాల్చిన చెక్కను పోషకాలకు గనిగా చెప్పవచ్చు. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఈ చెక్కలో సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల దాల్చిన చెక్క నీళ్లను రోజూ రాత్రి పూట నిద్రకు ముందు ఒక కప్పు మోతాదులో అయిన తాగాలని సూచిస్తున్నారు.

**దయాబెటిస్‌కు చెక్..**

దాల్చిన చెక్క నీళ్లను రోజూ తాగడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. మరోవైపు క్లోమగ్రంథిలో ఇన్సులిన్ ఉత్పత్తి సైతం పెరుగుతుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇన్సులిన్ నిరోధకత కారణంగా టైప్ 2 డయాబెటిస్ వస్తుందన్న సంగతి తెలిసిందే. అయితే అలాంటి వారు దాల్చిన చెక్క నీళ్లను రోజూ తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. కడుపులో మంటగా అనిపిస్తే కాస్త తేనె కలిపి తీసుకోవచ్చు. దీంతో షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. దాల్చిన చెక్కలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. పాలిఫినాల్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు ఈ చెక్కలో అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. దీని వల్ల తీవ్రమైన, ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.



**గుండె ఆరోగ్యానికి..**

దాల్చిన చెక్కలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలో అంతర్గతంగా, బాహ్యంగా వచ్చే వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు రావు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. దాల్చిన చెక్క నీళ్లను తాగడం వల్ల శరీరంలో ఉండే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాలు వెడల్పుగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**బరువు తగ్గడం కోసం..**

దాల్చిన చెక్క నీళ్లను తాగితే శరీర మెటబాలిజం పెరుగుతుంది. రాత్రి పూట మన శరీర మెటబాలిజం తక్కువగా ఉంటుంది. కనుక అలాంటి సమయంలో ఈ నీళ్లను తాగాలి. అప్పుడు మనం నిద్రించినా కూడా మెటబాలిజం ఎక్కువగానే ఉంటుంది కనుక మనం పడుకుని ఉన్నా కూడా క్యాలరీలు ఖర్చవుతూనే ఉంటాయి. దీంతో కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. దాల్చిన చెక్క నీళ్లను సేవిస్తుంటే జీర్ణ శక్తి పెరుగుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. దాల్చిన చెక్క నీళ్లను తాగడం వల్ల మెదడు పనితీరు మెరుగు పడి యాక్టివ్‌గా మారుతుంది. చురుగ్గా పనిచేస్తారు. ఉత్సాహంగా ఉంటారు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. ఇలా దాల్చిన చెక్క నీళ్లను తాగడం వల్ల అనేక అద్భుతమైన లాభాలను పొందవచ్చు.

# నూతన ఫిజియోథెరపీ క్లినిక్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట, జూన్ 21 మనం న్యూస్ :** నూతన ఫిజియోథెరపీ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. శనివారం జగ్గయ్యపేట పట్టణంలోని కొత్త వేంకటేశ్వర స్వామి వీధి నందు సామినేని ఉదయభాను వ్యక్తిగత కార్యదర్శి రాయప్ప తనయుడు ఫిజియోథెరపీ డాక్టర్ సునీల్ చే నూతనంగా ఏర్పాటు చేసిన "డా. సునీల్ ఫిజియోథెరపీ &అడ్వాన్స్ స్పోర్ట్ ఇంజ్యూరీ క్లినిక్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపీలో ఆధునికంగా వచ్చిన పలు అంశాలను సామినేని ఉదయభాను కు డాక్టర్ సునీల్ వివరించారు. అనంతరం సామినేని ఉదయభానుకు డాక్టర్ సునీల్ ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళల ఆర్థిక అభివృద్ధికి అవగాహన సదస్సు



**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 21(మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం యుటిఎఫ్ కార్యాలయంలో శనివారం డ్వాక్రా మహిళలకు అవగాహన సందస్సునిర్వహించారు ఏ పి ఎంకామారావు మాట్లాడుతూ పొదుపు సంఘాలు ప్రారంభమై జూన్ 8 వ తేదీకి 25 ఏళ్ళు నిండాయి అన్నారు డ్వాక్రా మహిళ పొదుపు వారి అభివృద్ధికి ప్రభుత్వద రుణాలు మంజూరు చేస్తుందన్నారుదీన్నిగ్రూపులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# ఘనంగా 11వ యోగ దినోత్సవ వేడుకలు



జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 21(మనం న్యూస్) : జంగారెడ్డిగూడెం మున్సిపల్ కమిషనర్ కె వి వెంకటరమణ ఆధ్వర్యంలో 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం జంగారెడ్డి గూడెం నందు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఎమ్మార్వో స్లీవ జోజి జడ్పీటిసి పోల్నాటి బాబ్జి సీనియర్ కూటమి నాయకులు మండవ లక్ష్మణరావు, పెనుమర్తి రాంమ్ కుమార్ రాజాన సత్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సోనీ ఇండియా నుంచి సరికొత్త బ్రావియా 8 2 క్యూడీ-ఓఎల్ఈడీ సిరీస్




**గాంధీనగర్ జూన్ 21 మనం న్యూస్:** బ్రావియా 8 2 సిరీస్ విడుదల చేస్తోన్నట్లు సోనీ ఇండియా వెల్లడించింది. ఇది దాని అపూర్వ విజయం సాధించిన టెలివిజన్ల శ్రేణికి విప్లవాత్మకమైన జోడింపు. ఈ కొత్త సిరీస్ అత్యాధునిక క్యూడీ-ఓఎల్ఈడీ టెక్నాలజీని అధునాతన ఏఐ ప్రాసెసర్ ఎక్స్ఆర్ తో మిళితం చేసి సాటిలేని చిత్ర నాణ్యత, జీవితపు తరహా ఆడియో అనుభవాలను అందిస్తుంది. ఆధునిక వీక్షకుడి అభిరుచులకు అనుగుణంగా రూపొందించబడిన బ్రావియా 8 2 సిరీస్ పరిపూర్ణ నలుపు, ఖచ్చితమైన షాడో వివరాలు, డైనమిక్ కాంట్రాస్ట్‌ను అందిస్తుంది. అదే సమయంలో అకౌస్టిక్ సర్ఫేస్ ఆడియో ప్లస్ డాల్బీ విజన్ అట్మాస్, ప్రముఖ స్ట్రీమింగ్ సేవల సహకారంతో అభివృద్ధి చేయబడిన వివిధ స్టూడియో కాలిబ్రేటెడ్ మోడ్‌లతో ధ్వనిని అందిస్తుంది.

# శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్న వితరణ



**గాంధీ నగర్ జూన్ 21 మనం న్యూస్):** శ్రీ గోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీ బాబు ఆధ్వర్యంలో శనివారం కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పూజ కార్యక్రమం అనంతరం పాత గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. గత ఐదు సంవత్సరాలుగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాత సానికొమ్ము ప్రసాద్ రెడ్డి సహకారంతో అన్నవితరణ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్, సముద్రాల వినయ్ కుమార్, పబతి కృష్ణ, యర్రంశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ సత్యసాయి బాబా వారి శత జయంతి మహోత్సవం




**హనుమాన్ జంక్షన్ : జూన్ 21 మనం న్యూస్ :** భగవాన్ శ్రీ సత్య సాయి సేవ సమితి హనుమాన్ జంక్షన్ గ్రామానికి సత్యసాయిబాబా వారి వందవ జన్మదిన వేడుకల్లో భాగంగా ప్రపంచ శాంతి కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర అన్ని జిల్లాల్లో తిరుగుతూ కృష్ణా జిల్లా లో మూడు రోజుల నుంచి పర్యటిస్తూ శనివారం హనుమాన్ జంక్షన్ చేరుకుంది. కృష్ణాజిల్లా శ్రీ సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు కొమరగిరి చంద్రశేఖర రావు ప్రగతి విద్యాసంస్థల అధినేత సమకాపూర్ణ చంద్ర రావు వారి విద్యాసంస్థల్లో విద్యార్థినిలు కోలాటం చెక్కభజన కర్ర సాము మొదలైన సాంస్కృతి కార్యక్రమములతో అలరించి హనుమాన్ జంక్షన్ లో పర్యటించారు .హనుమాన్ జంక్షన్ సమితి కన్వీనర్ బెక్కం వెంకటేశ్వరరావు, కోసూరు సుకుమార్ , చలమలశెట్టి వెంకటేశ్వరరావు ఫణికుమార్, రాజశేఖర్ మరియు స్త్రీ సేవాదళ్ గొర్రెల భవాని , మాధవి ,శ్రీలక్ష్మి, సుజాత సత్యవాణి , మామిడి రాము తదితరులు పాల్గొన్నారు . దెందులూరు మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ గారపాటి రామ సీత ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. హనుమాన్ జంక్షన్ రథయాత్ర అనంతరం కోడూరుపాడు పెదవుటపల్లి, గన్నవరం వైపు రథం వెళ్ళింది.

# నడవపల్లి లో యోగా డే



**కాట్రేనికోన జూన్ 21 మనం న్యూస్ :** యోగ ఏకాగ్రతను పెంపొందించడానికి తోడ్పడుతుంది. మన ఋషులు మానవాళికి ఇచ్చిన వరం యోగ అయితే దాన్ని విశ్వ జానీనం చేసిన మహనీయుడు ప్రధాని నరేంద్ర మోడీ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పిలుపుమేరకు కాట్రేనికోన మండలం నడవపల్లి సచివాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్ దో మ్మేటి పల్లవి వెంకట్రావు సచివాలయం సెక్రటరీ ఏ సురేష్ బిజెపి జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ సంయుక్త ఆధ్వర్యంలో మెగా యోగా కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో , సచివాలయం సిబ్బంది పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు ఉపాధి శ్రామికులు డ్వాక్రా గ్రూప్ యానిమెట్రీ సరస్వతి మహిళలు అందరు చేత యోగాసనములు సూర్య నమస్కారాలు చేయించడం జరిగినది. మన ఆరోగ్యం రక్షణ కోసం మనమందరం ప్రతిరోజు ఉదయం 20 నిమిషాలు యోగాసేద్దాం అని అన్నారు తదనంతరం ఫీల్డ్ అసిస్టెంట్ గిద్ది శ్రీను మరియు ఉపాధి శ్రామికులు ఆధ్వర్యంలో ఉపాధి శ్రామికుల చేత యోగా చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గువ్వల సత్తిబాబు పాకలపాటి సీతరాజు వర్మ గిద్ది రామ్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.